తేమ తగ్గింపు కోసం రైతుల తాపత్రయం



ఆకివీడు ఆయుకట్టులోని కల్లాల్లో ధాన్యం ఆరబెడుతున్న రైతులు.



మాదివాడలో ధాన్యాన్ని రాశిగా వేసిన దృశ్యం.

ఆకివీడు: యంత్రాలతో కోసిన పంట తాలూకా ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉండటం, తుపాను ప్రభావానికి మూడు రోజుల ముసురు ప్రభావంతో తేమ మరింత పెరగడంతో కల్లాల్లో ఉన్న ధాన్యంలో తేమ శాతం తగ్గించుకునేందుకు రైతులు తాపత్రయం పడుతున్నారు. పలు గ్రామాల్లో చేతికి అందివచ్చిన పంట నేల పాలు కాకూడదని రైతులు యంత్రాలతో మాసూళ్లు పూర్తి చేశారు. తుపాను ప్రభావంతో ధాన్యాన్ని ఆరబెట్టేందుకు అవకాశం లేకపోవడంతో రాశుల్లోనే ధాన్యాన్ని ఒబ్బిడి చేయాల్సి వచ్చింది. ఖరీఫ్‌లో సాగు చేసిన స్వర్ణ, సంపత్ స్వర్ణ, ఎంటీయూ 1318 రకం వంగడాలు చాలా గ్రామల్లో మాసూళ్లు పూర్తి చేశారు. యంత్రాలతో కోత కోయడంతో ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉంది. దీంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరలేదు. ఇదే సమయంలో మిచాంగ్ తుపాను ప్రభావం రైతులపై తీవ్రంగా పడింది. కల్లాలో ఉన్న ధాన్యం రాశుల్ని టార్పాలిన్‌లతో భద్రపరిచారు. ఈ విధంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో యంత్రాల ద్వారా 952 ఎకరాల్లో మాసూళ్లు పూర్తి చేసి, 1794 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని గట్టెంకించారు. ఈ ధాన్యాన్ని శుక్ర, శని, ఆదివారాల్లో ఆరబెట్టి తేమ తగ్గించేందుకు రైతులు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం ఆయా ధాన్యం 19, 21 శాతం తేమ వస్తుంది. ఎండలో ఆరబెట్టడం ద్వారా తేమ తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. 17 శాతం తేమ వచ్చిన తరువాత ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తామని చెబుతున్నారు. కొన్ని చోట్ల పసిరి గింజ కూడా వస్తుందని, తేమ, పసిరి గింజకు రాయితీ కల్పించాలని రైతులు కోరుతున్నారు.

ప్రారంభమైన కోతలు

ముంపు నీరు తగ్గడంతో పలు చోట్ల వరి కోతలు ప్రారంభించారు. స్థానిక మాదివాడ, ఆకివీడు, చినకాపవరం, కోళ్ళపర్రు, పెదకాపవరం, అయిభీమవరం, మందపాడు తదితర గ్రామాల్లో నేలకొరిగిన పంటను మనుషులతో కోయిస్తున్నారు. ఎకరాకు రూ. 15 వేలు నుంచి రూ. 24 వేల వరకూ కూలి చెల్లించి పంటను దక్కించుకునే ప్రయత్నాల్ని రైతులు చేస్తున్నారు. కోత సమయంలోధాన్యం రాలిపోతుందని, మొలకలు వచ్చాయని పలువురు రైతులు వాపోతున్నారు.

నీట మునిగిన పంట పొలాల పరిశీలన



గొరగనమూడిపాలెంలో ముంపు వరిని పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: మిచాంగ్ తుపాను వల్ల రైతులు చాలా నష్టపోయారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. శనివారం ఆయన గొరగనమూడిపాలెం పెన్నాడ, విస్సాకోడేరు గ్రామాల్లో ముంపునకు గురైన వరి చేలను సందర్శించి, రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులకు, కౌలు రైతులకు కూడా నెల రోజుల్లో ఇన్‌పుట్ సబ్సిడీ అందజేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. మండలంలో 1800 ఎకరాలకు నష్టం వాటిల్లిందని, ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎవరూ అధైర్యపడవద్దని రైతులకు భరోసా ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి వి.నారాయణరావు మాట్లాడుతూ 17 తేమశాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, 17 కంటే ఎక్కువ శాతం ఉంటే పాయింట్ వైజ్‌గా కొనుగోలు చేస్తామని వివరించారు. పూర్తిగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్‌లు భూపతి రాజు వంశీకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, గొట్టుముక్కల శివరామరాజు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, కందుల నాగరాజు, సామంతపూడి మార్రాజు (బాబు), సొసైటీ చైర్మన్ గడ్డం జోషి, దుండి అశోక్ బాబు, చల్లబోయిన పాపారావు, మల్లుల శ్రీనివాస్, పంపన రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు బొల్లం గాంధీ, ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి పాల్గొన్నారు.

ఉజ్వల యోజనను వినియోగించుకోవాలి

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన మహిళలకు గ్యాస్ సిలిండర్, స్టవ్ ఉచితంగా అందిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు పేర్కొన్నారు. శనివారం విస్సాకోడేరు గ్రామం లో160 మందికి, ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.

ఎంపీ ధీరజ్ సాహోను సస్పెండ్ చేయాలి



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న తాతాజీ

భీమవరం: అవినీతిలో కూరుకుపోయిన జార్ఖండ్ కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహోను వెంటనే సస్పెండ్ చేయాలని, పార్టీ సభ్యత్వం రద్దు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ డిమాండ్ చేశారు. శనివారం భీమవరం ప్రకాశంచౌక్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తాతాజీ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కోమటి రవికుమార్, అల్లూరి సాయిదుర్గరాజు, కాగిత సురేంద్ర, ఉన్నమట్ల కబర్ధి, తోట గంగరాజు, అరసవల్లి సుబ్రమణ్యం, అయినంపూడి శ్రీదేవి, అడబాల శివ, షేక్ మొహిద్దిన్ పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఎమ్మెల్యే రామరాజు

భీమవరం (ప్రకాశంచౌక్): ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ మంచి హృదయం కలిగి ఎదుటి వారికి సాయం చేసినప్పుడే ఆ దేవుని ఆశీస్సులు వారి మీద ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం బస్టాండ్ ఎదురుగా కేశవరావు హైస్కూల్ గ్రౌండ్‌లో జీడీవీ పౌండేషన్, ఎఫ్ఎఫ్ సీఐ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సేవకులు ఐక్య క్రిస్మస్ వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించగలమని అన్నారు. కార్యక్రమంలో ఎండీ ఇస్మాయిల్, జీడీవీ పౌండేషన్ చైర్మన్ జి.రాజేష్ ఖన్నా, డాక్టర్ రంగరాజు, పీటర్ పుట్టా, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గోగులమండ భవాని, కేజియా సునీల్, స్టీఫెన్ బాబు, థోమష్, యిర్రింకి రాజు, అడపా ప్రసాద్, కృపా సాక్షి తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు ప్రభుత్వ సాయం భేష్



భీమవరంలో మాట్లాడుతున్న మంగరాజు

భీమవరం: తుపాను బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు అభినందనీయమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ సెల్ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. శనివారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆశ్రయం కల్పించడంతోపాటు పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం స్పందినతీరు బాధితులకు ఊరట కలిగిస్తోందన్నారు. ఆయా ప్రాంతాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి బాధితులకు భరోసా కల్పించడమేగాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివిధాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారని వివరించారు. బాధితులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటే.. టీడీపీ నేత చంద్రబాబు చేస్తున్న చౌకబారు విమర్శలు విడ్డూరంగా ఉన్నాయని ఎద్దేవచేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా వ్యవసాయం దండగ అంటూ రైతులను హేళనచేసి తాను అధికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటానని చెబుతున్న మాటాలను ఎవరూ నమ్మరని అన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు పి.బాలకృష్ణ, వి.సునీల్, సీహెచ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



కోపల్లె హైస్కూల్ 1989 - 90 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

అపూర్వ కలయిక

కాళ్ల: మండలంలోని కోపల్లె జిల్లా పరిషత్ స్కూల్‌కు చెందిన 1989–90 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శనివారం పాఠశాలలో కలుసుకున్నారు. స్నేహితులను, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులుగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు అందరినీ అలరించాయి. శివ, ప్రకాష్, రెడ్డి శ్రీను, ప్రసాదరాజు, పెన్మెత్స శిరీషవిశ్వనాధరాజు, సువర్ణరాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సహస్ర దీపాలంకరణ

కాళ్ల: మండలంలోని కాళ్లకూరులో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో కార్తీక మాసం ఆఖరి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి సహస్ర దీపాలంకరణ సేవ, అష్టోత్తర శతనామార్చన, ఊంజల్ సేవ(డోలోత్సవం నిర్వహించారు. గ్రంధి బ్రహ్మజీరావు దంపతుల ఆధ్వర్యంలో చేసిన పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారుమోగింది. ఈఓ మోకా అరుణ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



నాగిడిపాలెం గ్రామంలో అభివృద్ధిని వివరిస్తున్న ఏడుకొండలు

భీమవరం అర్బన్: విద్యతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తలచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు అన్నారు. భీమవరం మండలం నాగిడిపాలెం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికి తిరిగి నాలుగున్నరేళ్లలో అమలయిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ నాడు - నేడు పథకం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు పాఠశాలలు అభివృద్ధి చేశారని చెప్పారు. జగనన్న విద్యా కానుక ద్వారా ఏక రూప దుస్తువులు, షూస్, ఉచిత పుస్తకాలు అందించడమే కాకుండా మధ్యాహ్నం జగనన్న గోరుముద్ద ద్వారా పౌష్టికాహారం అందజేత, ఇంగ్లిష్ మాధ్యమంలో భోదన, 8 నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ.30 వేలు విలువ చేసే బైజూస్ ట్యాబ్‌లు ఇచ్చారని వివరించారు. ఇంటర్మీడియట్, ఇంజినీరింగ్ విద్యార్థులకు విద్యా దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మఒడి ఇస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై చదువుల భారం పడకుండా సీఎం జగన్ చూస్తున్నారని తెలిపారు. గతంలో గ్రామాల్లో ఎంతోమంది చదువుకుందామని ఆసక్తి ఉన్నా పేదరికం అడ్డువచ్చేదని, నేడా పరిస్థితిని సీఎం జగన్ కనుమరు చేశారని వివరించారు. విద్యారంగంలో మార్పులతో ఎంతోమంది విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతూ దేశ, ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, సర్పంచ్ నాగిడి నారాయణస్వామి, నామన మహేష్, నాగిడి నాగరాజు, తిరుమాని సహదేవుడు, నాగిడి లక్ష్మణస్వామి, తిరుమాని ధర్మరాజు, నాగిడి సత్యనారాయణ, కొల్లాటి భాస్కరరావు, తిరుమాని విమలా దేవి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 1,056 కేసుల రాజీ



లోక్‌అదాలత్‌లో కేసు విచారణ చేస్తున్న జడ్జి శ్రీసత్యాదేవి

భీమవరం: జాతీయ లోక్ అదాలత్‌లో 1,056 కేసులు పరిష్కరించినట్టు భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, 3వ అదనపు జిల్లా జడ్జి పి.శ్రీసత్యాదేవి తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్ సందర్భంగా శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీ చేసుకోవడం ద్వారా సమయం వృథా కాదన్నారు. ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్లు వల్లనే లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేసినట్టు చెప్పారు. భీమవరం టౌన్, రూరల్, వీరవాసరం, ఉండి, పాలకోడేరు, కాళ్ల, ఆకివీడు పోలీస్ స్టేషన్లకు సంబంధించి సివిల్ కేసులు 16, క్రిమినల్ 95, ఎక్సైజ్ 138, మనోవర్తి 5, చెక్ బౌన్స్ 47, బ్యాంక్ రికవరీ 5, ఎస్‌టీసీ 734, బీఎస్ఎన్ఎల్ 15 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజీ చేశామని వివరించారు. ఎక్సైజ్ కేసుల్లో కంపౌండింగ్ ఫీ, చెక్ బౌన్స్ ప్రి లిటిగేషన్ కేసుల్లో సుమారు రూ.5,57,84,499 అవార్డులను జారీ చేశారన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌ను నాలుగు బెంచ్‌లుగా ఏర్పాటుచేయగా అధికారులుగా సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సురేష్‌బాబు, 2వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ డి.ధనరాజు, సభ్యులుగా జి.ఉమారాణి, టీవీబీ లక్ష్మి, ఎస్ రత్నాకర్‌రావు, ఎం దుర్గాప్రసాద్ వ్యవహరించారని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటరమణరావు, పి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉమాసోమేశ్వరస్వామి సేవలో మంత్రి రోజా



ఉమాసోమేశ్వర స్వామిని దర్శించుకుంటున్న మంత్రి రోజా



రోజాకు స్వామి చిత్రపటం అందజేస్తున్న ఈఓ రామకృష్ణంరాజు,ధర్మకర్తలు

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం పంచారామక్షేత్రం ఉమాసోమేశ్వరస్వామి వారిని పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు, ధర్మకర్తలు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. మంత్రి రోజా స్వామి వారి తోపాటు దేవస్థానంలో కొలువైన పార్వతీదేవి, అన్నపూర్ణదేవి అమ్మవార్లు దర్శించుకున్నారు. అనంతరం ఆమెను ఆలయ సిబ్బంది సత్కరించగా, అర్చకులు వేద ఆశీర్వాదం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన ఈఓ డి.రామకృష్ణంరాజు, ధర్మకర్తలు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం/భీమవరం అర్బన్ : స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలోని విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ సబ్ స్టేషన్‌తోపాటు పాలకోడేరు మండలం గొరగనమూడి సబ్ స్టేషన్, వీరవాసరం మండలం వీరవాసరం, కొణితివాడ, మత్స్యపురి సబ్ స్టేషన్స్ పరిధిలోని అన్ని గ్రామాలకూ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

మత్స్యపురిలో వికసిత్ భారత్

వీరవాసరం: మండలంలోని మత్స్యపురిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర సభను సర్పంచ్ కారేపల్లి శాంతిప్రియ అధ్యక్షన ఎంపీడీఓ కె.జ్యోతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ మాట్లాడుతూ పేదల కోసం ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అర్హులను గుర్తించి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయభాస్కరరావు, నాయకులు తోట గంగరాజు, ఆకుల లీలాకృష్ణ, కురెళ్ల నరసింహరావు, దగ్గు రమణకుమారి, కోడి నరసింహరావు, జవ్వాది బాలాజి పాల్గొన్నారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

ఉండి: మండలంలోని యండగండిలో వేంచేసియున్న దుర్గమ్మవారికి కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గ్రామంలో అమ్మవారిని ఊరేగించి అనంతరం ఆలయంలో మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తండ్రిని కొట్టిన కొడుకుపై కేసు

భీమవరం అర్బన్: తండ్రిని కొట్టిన కొడుకుపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై బి.మోహన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం బేతపూడి గ్రామానికి చెందిన పాలపర్తి సుదర్శన్‌రావు తన భార్యను తనకు ఇష్టం లేకుండా కొడుకు యోహాన్ కువైట్ పంపించాడు. దీంతో వారిద్దరి మధ్యా ఘర్షనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం యోహాన్ మద్యం సేవించి తండ్రి సుదర్శన్ రావును కొట్టడంతో గాయాలపాలయ్యాడు. సుదర్శన్ రావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

మోటార్‌తో వర్షపు నీరు తొలగింపు



ఉండి జెడ్పీ హైస్కూల్‌లో వర్షపు నీటిని బయటకు తోడుతున్న పంచాయతీ సిబ్బంది

ఉండి: స్థానిక జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో నిలిచిన వర్షపు నీటిని సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ ప్రత్యేక శ్రద్ధతో మోటార్‌ల సాయంతో బయటకు తోడించారు. తుపాను సమయంలో కురిసిన భారీ వర్షాలకు సమీప ప్రాంతాల్లోని వర్షపు నీరు హైస్కూల్ గ్రౌండ్ పల్లం కావడంతో అక్కడికి చేరుకుంది. దీంతో గ్రౌండ్ కాస్త చెరువులా మారింది. ఇన్‌చార్జ్ ఈఓపీఆర్‌డీ కె.గోపాలకృష్ణ విషయం తెలపడంతో గ్రౌండ్‌లోని నీటిని పూర్తిగా బయటకు తోడించేశారు. అలాగే ఆదివారం కూడా ఏదైనా నీరు ఊరితే దానిని కూడా పూర్తిగా తోడేస్తామని గోపాలకృష్ణ తెలిపారు.

క్లుప్తంగా

మహిళా చైతన్యంతోనే దాడులకు అడ్డుకట్ట



న్యాయవాది సత్యవిజ్ఞానదేవి

భీమవరం: మహిళలు చైతన్యంతోనే తమపై దాడులను ఎదుర్కొనగలరని న్యాయవాది ఎస్ సత్యవిజ్ఞానదేవి అన్నారు. స్థానిక ఎస్ ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్‌సెల్ ఆధ్వర్యంలో శనివారం ప్రివెంటీషన్ ఆఫ్ సెక్సువల్ ఎరాస్మెంట్ ఎట్ వర్క్ ప్లేస్ అనే అంశంపై ఏర్పాటుచేసిన వర్క్‌షాప్‌లో ఆమె మాట్లాడారు. మహిళలపై దాడులు జరిగే సమయంలో న్యాయస్థానాలు కూడా త్వరితగతిన తీర్పులిస్తే మహిళలకు న్యాయం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. మహిళలు చైతన్యంతో ముందుకొస్తే తమను తాము రక్షించుకోగలరని అన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఇన్‌చార్జి బీహెచ్‌వీఎస్ లక్ష్మి మాట్లాడుతూ విధి నిర్వహణలో మహిళల సంఖ్య బాగా పెరుగుతోందని, అదే స్థాయిలో వారిలో చైతన్యం కూడా పెరగాలని సూచించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటర్స్ అపర్ణ, భువనేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్యవిజ్ఞానదేవిని ఘనంగా సత్కరించారు.

తెలుగు మోడల్ పేపర్ పుస్తకాల పంపిణీ



టెన్త్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం: స్థానిక పొట్టిశ్రీరాములు మునిసిపల్ (పీఎస్ఎం) గరల్స్ హైస్కూల్లో టెన్త్ విద్యార్థులు 50 మందికి తెలుగు పరీక్షామోడల్ పేపర్ పుస్తకాలను శనివారం అందించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు కలిగొట్ల గోపాలశర్మ ఆర్థిక సాయంతో ఈ పుస్తకాలను శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గోపాలశర్మ పదవి విరమణ చేసినా విద్యపై ఉన్న మక్కువతో విద్యార్థుల్లో అత్యధికశాతం ఉత్తీర్ణత సాధించేకు ఉపకరించే ఈ పుస్తకాలు అందించడం అభినందనీయమని రంగసాయి అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం వారణాసి రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పి.చిట్టిబాబు, మహాలక్ష్మి, కొంద్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామికి ప్రత్యేక అలంకరణ



ఉమా సోమేశ్వరస్వామివారు

భీమవరం (ప్రకాశంచౌక్): కార్తీక మాసోత్సవాల్లో భాగంగా 26 రోజు శనివారం పంచారామ క్షేత్రం స్థానిక గునుపూడి ఉమా సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకం, కుంకుమార్చన, లక్షపత్రి పూజ, దర్శనం టిక్కెట్లు, లడ్డూ ప్రసాదం విక్రయాల ద్వారా రూ.1,34,992 ఆదాయం వచ్చినట్టు అధికారులు తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు కుర్మదాసు సత్యశ్రీనివాస్, నాచుశ్రీవల్లి, లక్కు త్రిమూర్తులు, కోయ తాతాజీ, నల్లం రఘుబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, సోమాదుల లీలా ఈశ్వరి, తాణాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

23న కల్లుగీత కార్మికుల మహాసభ



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహమూర్తి

భీమవరం: కల్లు గీతకార్మికుల సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన విధానాలపై ఈనెల 23న భీమవరంలో 31వ జిల్లా మహాసభ నిర్వహించనున్నట్టు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జుత్తిగ నర్సింహమూర్తి తెలిపారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మామిడిశెట్టి నాగ భూషణం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వం కల్లుగీత కార్మికులకిచ్చిన హామీలు నెరవేర్చాలని, ఎక్స్ గ్రేషియో రూ.10 లక్షలు చెల్లించాలని కోరారు. సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు కామన మునిస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి బొక్కా చంటి, కడలి పాండు, దాసరి సూరిబాబు, బొంతు శ్రీనివాస్, బొక్కా సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

యలమంచిలి: మండలంలోని అడవిపాలెం-కొంతేరు లింకు రోడ్డులో పేకాడుతున్న నలుగురిని శనివారం తెల్లవారుజామున పట్టుకున్నట్టు ఎస్సై కాకి శివనారాయణ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.18,530 నగదు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.